# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 04 మే 2025


## శాశ్విత నీటి సమస్యకు చర్యలు

రాయచోటి, మే 3: ప్రభాతవార్త



రాయచోటి మండలం, గొర్లముదివీడు హరిజనవాడలో నీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు శనివారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి తమ సమస్యలు తెలిపారు. దీంతో మంత్రివర్యులు వెంటనే స్పందించి గొర్లముదివీడు హరిజనవాడలో నూతన బోరు వేసి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలిపారు. దీంతో గొర్లముదివీడు హరిజనవాడ ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రస్తుతం నీటి సమస్య ఉన్న ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.

### ఎమ్మెల్యే కృషితో

## పెన్నాకు నీరు విడుదల

కమలాపురం మే 3 ప్రభాతవార్త



ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కృషితో కమలాపురం సమీపంలోని పెన్నా నదికి అధికారులు నీటిని విడుదల చేశారు. గత కొన్నాళ్లుగా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండటంతో భూగర్భజలాలు అడుగంటాయి. దీంతో నదీ పరివాహక మండలాలైన కమలాపురం, వల్లూరు, ఎర్రగుంట్ల మండలాల ప్రజలు తాగు నీటికి, రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బందులు పడ్డారు. అది గమనించిన ఎమ్మెల్యే వారి కోరిక మేరకు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో స్పందించిన ఆయన మైలవరం ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించడంతో ఈ సందర్భంగా రైతులు, ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

### అన్నమయ్య ప్రాజెక్ట్

## పాపం ఎవరిది ?

### ప్రాజెక్టు కట్టకుండా మూడేళ్లు మొద్దు నిద్ర పోయారా?

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, మే 3 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గం ప్రజలకు త్రాగు సాగు నీరు అందించే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం వెనక పాపం ఎవరిదో రాజంపేట ప్రజలందరికీ తెలుసని, అధికారంలో ఉండి మూడేళ్లు ప్రాజెక్టు కట్టకుండా మొద్దు నిద్రపోయారా అంటూ ఎంపీ మిథున్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చిమ్మటి జగన్మోహన్ రాజు మండిపడ్డారు. శనివారం టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిషన్ల కక్కుర్తితో టెండర్లకు పిలిచి పనులు ప్రారంభించకుండా డ్యాం నిర్మాణాన్ని తొక్కి పెట్టి ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంపై ఆరోపణలు చేయడానికి సిగ్గుండాలని మిథున్ రెడ్డి పై ఉరుచుకుపడ్డారు.రాజంపేట ప్రజలకు చేసిన ద్రోహం ఎవరు మరిచిపోరని అన్నారు.అలాగే 2021లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే 2024 వరకు మూడు సంవత్సరములు పనులు ప్రారంభించకుండా గాడిదలు కాస్తున్నారా అన్నారు. ప్రభుత్వం వచ్చి 9 నెలలు అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మీరు మరి డ్యాం కొట్టుకుపోయినందుకు కారణమైన వారిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. వరద బాధితులకు ఏం సహాయం అందించారని నిలదీశారు.అన్నమయ్య డ్యాం తెగిపోయినపుడు వైసీపీ అధికారంలో ఉందని,స్వార్థ ప్రయోజనాల కోసం అనేక మంది నీ వైసిపి ప్రభుత్వం పొట్టన పెట్టుకొని, ఆ సమయంలో ముఖ్యమంత్రి గా ఉన్న జగన్ రెడ్డి ప్రగల్భాలు పలికారని,మరి వారి జీవితాలలో ఏమి మంచి జరిగిందో, ఎంపీ గా మిథున్ రెడ్డి ఏమి కార్యక్రమాలు చేసారో గ్రామాలలో ప్రజలను అడిగితే వాస్తవాలు చెపుతారని స్పష్టం చేశారు. అంతేకాకుండా,చంద్రబాబు నాయుడు డ్యాం లు నిర్మిస్తే , వైసీపీ పాలనలో డ్యాం కొట్టుకుపోయేలా చేసి ,అధికారం లో ఉన్నన్ని రోజులు ఈ రోజు రేపు అంటూ దొంగ మాటలు చెప్పి,నేడు అధికారంలోకి వచ్చి 9నెలలు అయ్యింది ఏమి చేశారని ప్రశ్నించడానికి ఎంపీ కి అర్హత లేదని చెప్పారు.అసలు ఎంపీగా మిథున్ రెడ్డి రాజంపేట కు చేసిన ద్రోహం అందరికీ తెలుసు అని,దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఇప్పుడు ఎంపీ మాటలు ఉన్నాయని ఆయన ఎద్దేవ చేశారుఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, జంగం శెట్టి సుబ్బయ్య ,క్లస్టర్ ఇన్చార్జులు కొల్లి రెడ్డయ్య నాయుడు, పసుపులేటి ప్రవీణ్ కుమార్, రాజంపేట కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండా శీను, రాజంపేట తెలుగు యువత నాయకుడు సిద్ధిక్ పాల్గొన్నారు.

## మహానాడుపై ఎమ్మెల్యే సమావేశం



పెండ్లిమర్రి, మే 3, ప్రభాతవార్త:

మహానాడు నిర్వహించనున్న సభా స్థలం, శాటిలైట్ మ్యాప్ ద్వారా అలాగే టీడీపీ రాష్ట్ర కమిటీ నిపుణుల కమిటీకి కమలాపురం ఎమ్మెల్యే చైతన్యరెడ్డి శనివారం వివరించారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న మహానాడుపై సభా స్థలి కోసం చెర్లోపల్లి, పబ్బాపురం తదితర పొలాలు, అలాగే జయరాజ్ గార్డెన్ పరిధిలోని స్థలం, ఆర్డీవో కార్యాలయ పరిసర ప్రాంతాను, వసతి కోసం పలు కల్యాణ మండపాలు పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, రామ్‌భూపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సి.కె.దిన్నె ఎమ్మార్వో, సీఐ, ఎస్సై, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 2.25 టన్నుల విలువైన

# 84 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

### కూరగాయల లోడ్ కింద ఎర్రచందనం దుంగలు లభ్యం:

### పరారీలో ఉన్న డ్రైవర్:

ఒంటిమిట్ట మే 03( ప్రభాతవార్త)



ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో క్షేత్రస్థాయి అటవీశాఖ అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉన్నప్పటికీ కడప జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా వెలుగులోకి వస్తూనే ఉంది. శేషాచల అడవులకు అనుసంధానంగా ఉన్న కడప జిల్లాలో ఎర్రచందనం వృక్షాలు ఎక్కువగా ఉండడంవల్ల స్మగ్లర్లు చిలరేగిపోయి అనది కాలంలోనే కోటీశ్వరులు కావాలనే దురుద్దేశంతో ఎర్ర చందనం వృక్షాలను నరికి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్న వైనం ప్రతి ఒక్కరికి కనిపిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా శాశ్వతంగా నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో అటవీశాఖ అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ జిల్లాలోని ఏదో ఒక ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడుతూనే ఉన్నారు. దీన్నిబట్టి చూస్తే అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని చెప్పాలి. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్ట పైన ప్రధాన రహదారిలో ఐచర్ వాహనం అనుమానాస్పదంగా వెళుతూ ఉండడంతో రాబడిన సమాచారం మేరకు స్థానిక అటవీ అధికారులు వాహనాన్ని పసిగట్టి నిలుపుదల చేయాలని ప్రయత్నించగా వాహన డ్రైవర్ వాహనాన్ని ఆపకపోగా అత్యంత వేగంతో పరారు కావాలని యత్నించగా చాకచక్యంగా స్థానిక అటవీ అధికారులు వెంబడించి బాకరాపేట చెక్ పోస్ట్ వద్ద కూరగాయల లోడుతో ఉన్న ఐచర్ వాహనాన్ని నిర్బంధించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం వాహనాన్ని ఒంటిమిట్ట అటవీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించగా ఊహకందని విధంగా ఎవరికి అనుమానం రాకుండా కూరగాయల లోడు కింద సుమారుగా 2.25 టన్నుల 84 ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా కింద దాచిపెట్టిన అటవీ సంపద లభ్యమైనది. అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న అటవీ సంపదను ఒంటిమిట్ట అటవీ కార్యాలయానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. కడప జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ శనివారం ఉదయం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఒంటిమిట్ట ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతోందని ముందస్తుగా తమ అటవీ అధికారులకు సమాచారం అందడంతో హుటాహుటిన తమ సిబ్బంది బయలుదేరగా ఒంటిమిట్ట చెరువుకట్ట ప్రధాన రహదారిలో అనుమానాస్పదంగా వస్తున్న ఐచర్ వాహనాన్ని నిర్బంధించాలని ప్రయత్నించగా డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వేగంగా వెళ్లడం జరిగిందని అనంతరం తమ సిబ్బంది వాహనాన్ని ఛేదిస్తూ బాకరాపేట చెక్పోస్ట్ వద్ద పట్టుకోగా డ్రైవర్ పరారయ్యారన్నారు. పరారైన వ్యక్తి చిరునామా ఆరా తీయగా అన్నమయ్య జిల్లా రేగుల మండలానికి చెందిన మురళిగా గుర్తించినట్లు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని పత్రికా ముఖంగా ఆయన స్పష్టం చేశాడు. ఇప్పటికే దర్యాప్తు మొదలుపెట్టామని ఎర్ర చందనం అక్రమ రవాణాలో ఎవరి హస్తముందో దర్యాప్తులో తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ వివేకానంద, ఎఫ్ ఆర్ వో బాలసుబ్రమణ్యం ,ప్రసాద్, డిఆర్ఓ నాగు నాయక్, ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాసులు, ఎఫ్ బి వో లు సుబ్రమణ్యం, సుధాకర్, ఇందిర, ఆంజనేయులు, నాయక్, సురేష్ తదితరులు ఉన్నారు.

## మదనపల్లెలో యువకుడు దారుణహత్య

మదనపల్లెక్రైం, మే 3 ప్రభాతవార్త :



మదనపల్లెలో ఓ యువకుడు దారుణహత్యకు గురైన సంఘటన గురువారం రాత్రి జరిగింది. తలపై బండరాళ్లతో కొట్టి హత్యచేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని బసినికొండలో నివాసం వున్న రఘు కుమారుడు సునీల్ (24) ఎలక్ట్రికల్స్ వర్క్ చేసుకోని జీవనం సాగిస్తున్నాడు. సునీల్ తల్లిదండ్రులు మరణించటంతో తన అక్క శశికళ ఇంట్లో వుంటున్నాడు. రోజులాగా గురువారం ఉదయం పనికి వెళ్లిన సునీల్ రాత్రి అయినా ఇంటికి రాకపోవటంతో కంగారు పడిన అక్క శశికళకు శేషప్పతోటలో సునీల్ పడివుండటం తెలుసుకుని వెళ్లింది. తలపై బండరాళ్లతో దాడి చేయటంతో సునీల్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిఎస్పీ మహేంద్ర, రెండవ పట్టణ సిఐ రామచంద్రలు సిబ్బందితో సంఘటన స్థలంకు చేరుకుని విచారించారు. మృతదేహంకు ప్రభుత్వాస్పత్రిలో శవపరీక్షలు చేయించారు. శశికళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంకు చెందిన బాలఅంజినేయులు తన తమ్ముడిని తీసుకెళ్లాడని తనకు అతనిపై అనుమానం వున్నట్లు ఫిర్యాదు చేసింది. గతంలో బాలాంజీనయులు తనపట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో తన తమ్ముడు సునీల్ అతనికి వార్నింగ్ ఇవ్వటం జరిగిందన్నారు. దీని మనసులో పెట్టుకుని అతనే చంపివుండవచ్చని అమె ఫిర్యాదులో పేర్కొంది. ఆకోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## అకాల వర్షంతో విద్యుత్ శాఖకు రూ. 30 లక్షలు నష్టం

### ఈదురు గాలులకు నేలకొరిగిన 100 విద్యుత్ స్తంబాలు

### కడప ఈఈ హరి సేవ్యా నాయక్

సిద్దవటం 3 మే ప్రభాతవార్త :



మండలంలో గురువారం సాయంత్రం వడగాలులు అకాల వర్షంతో విద్యుత్ శాఖకు దాదాపు రూ. 30 లక్షల మేరకు అపార నష్టం వాటిల్లిందని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ హరి సేవ్యా నాయక్ తెలిపారు. మండలంలోని బొగ్గిడివారిపల్లిలో శనివారం ఆయన విద్యుత్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల కేవలం గంట వ్యవధిలో పెద్ద పెద్ద వృక్షాలు విద్యుత్ లైన్ లపై పడడం వల్ల 100 విద్యుత్ స్తంబాలు నేల కోరిగాయన్నారు. అలాగే 10 ట్రాన్స్ఫర్మరలు కాళిపోయాయన్నారు. 4 కిలోమీటర్లు మేర విద్యుత్ లైన్ దెబ్బతిందన్నారు. ఈ మేరకు దాదాపు 30 లక్షల మేర విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లిందన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ సిబ్బందిచే క్షేత్ర స్థాయిలో పర్యటించి మరమ్మత్తు పనులను చేయించడం జరుగుతుందన్నారు. గృహ వినియోగదారులకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాను చేసేందుకు సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట డిఈ సుబ్రహ్మణ్యం, సిద్దవటం, ఒంటిమిట్ట ఏఈ లు జయచంద్ర, ఉదయ్ కుమార్ రెడ్డి, కడప, సిద్దవటం, ఒంటిమిట్ట కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





కడప లీగల్, మే 3, ప్రభాతవార్త:

కడప జిల్లా కోర్టు ఆవరణలో శని, ఆదివారాల్లో జరుగుతున్న జ్యుడిషియల్ వర్క్ షాప్ జ్యుడిషియల్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జీలు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బి.వి.ఎల్.ఎన్.చక్రవర్తిలను శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. వారితో పాటు కడప జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జీ డా.సి.యామిని, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌లు హైకోర్టులు జడ్జీలను కలిశారు.

## ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

### ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు త్వరగా భూములను గుర్తించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మే 3 ప్రభాత వార్త

మండలాల్లో ప్రభుత్వ భూములకు తగిన విధంగా రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, తాసిల్దారులతో రెవిన్యూ అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆక్రమిత భూములు గుర్తింపు, జీవో ఎంఎస్ నెంబర్ 30 మార్గదర్శకాల మేరకు అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణ రెగ్యులరైజేషన్, రీ సర్వే, అందరికీ గృహనిర్మాణం దరఖాస్తుల స్వీకరణ, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు భూముల గుర్తింపు తదితర అంశాలలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు భూములు అవసరం అవుతాయని, మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి తగిన రక్షణ కల్పించాలన్నారు. ఈ అంశంలో మండలాల వారీగా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. అలాగే ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం 2025లో భాగంగా ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు 2019 అక్టోబరు 15కు ముందు ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించుకుని ఏర్పరచుకున్న నివాస గృహాలలో అభ్యంతరకరం లేని వాటి క్రమబద్ధీకరణ అంశంలో గుర్తించిన యూనిట్లు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అలాగే హౌసింగ్ రీ వెరిఫికేషన్ పెండింగ్ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు సాధ్యతలపై కూడా వెంటనే నివేదికను పంపాలని సూచించారు. జిల్లాలో పచ్చి మేత పెంపకానికి డివిజన్, మండల స్థాయిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, డికేటీ, ప్రైవేట్ భూములను ప్రతి మండలంలో కనీసం 3వేల ఎకరాలను గుర్తించాలని, ఇందుకు ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. వివిధ పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి, ధోబిఘాట్ల ఏర్పాటుకు అవసరమైన భూముల ప్రతిపాదనలు కూడా వెంటనే సమర్పించాలన్నారు. అదేవిధంగా రీ సర్వే ప్రగతి, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు భూముల గుర్తింపు తదితర అంశాలలో కూడా మండలాల వారీగా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాతకు విశేష పూజలు

### వాసవి మాతకు వడి వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు

బద్వేలు అర్బన్ ,మే 3, ప్రభాతవార్త

వైశాఖమాసం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో శనివారం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి తో పాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు .అలాగే రాత్రి వాసవి మాత అమ్మవారికి పలువురు ఉభయ దారులతో ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉబయదారులుగా చిన్ని సుబ్బరాయుడు , సతీమణి సుధారాణి, నూతి వెంకటసుబ్బయ్య సతీమణి లక్ష్మీదేవి, నూతి సుధాకర్ సతీమణి పుష్పలత, జూటూరు సురేష్ బాబు సతీమణి లక్ష్మీ మల్లేశ్వరి, మాలేపాటి శివ సుబ్రహ్మణ్యం సతీమణి వెంకట సుబ్బరత్నమ్మ ,ముచ్చర్ల సుధాకర్ రావు సతీమణి సుజాత ,చింతకుంట చెన్న కృష్ణయ్య సతీమణి లక్ష్మీ మంజుల, దర్శి వెంకటేశ్వర్లు సతీమణి నాగలక్ష్మి , మెంటా నాగేశ్వరరావు సతీమణి లక్ష్మీనారాయణమ్మ, బెస్తవేముల రాఘవేంద్ర సతీమణి వాసవి ,పబ్బతి గురుబ్రహ్మం సతీమణి విజయలక్ష్మి, మాలే పాటి వెంకటసుబ్బయ్య సతీమణి విజయ కుమారి, పడచూరి మణికంఠ సతీమణి భాను, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ సతీమణి సుగుణ, మాలే పాటి సుబ్రహ్మణ్యం, సతీమణి నాగలక్ష్మి, చిన్ని సురేష్ బాబు సతీమణి లక్ష్మి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వాసవి మాత అమ్మవారికి వడివేము వల్లింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.వాసవి మాతను దర్శించుకునేందుకు విచ్చేసిన పలువురు మహిళలకు, భక్తులకు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు, సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజా తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.

## 10 ప్రత్యేక తరగతులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి

### ఎన్ టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్.

రాయచోటి మే 3 ప్రభాతవార్త

పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక డైట్ విద్యా కేంద్రంలో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి నందు ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులను ఉదయం నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు నిర్వహించడం సరికాదన్నారు. ప్రత్యేక తరగతులను మధ్యాహ్నం వరకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మజ్జిగ అందుబాటులో ఉండే విధంగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రమణయ్య,తోఫీక్, బాలాజీ , షఫీ తదితరులు పాల్గొన్నారు



## నీటి తొట్టులను పరిశీలించిన ఎంపీడీఓ

దువ్వూరు, మే 03, ప్రభాతవార్త:

మండలంలో పశువులకు ఉపయోగంగా ఉండేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా 15నీటి తొట్టులు మంజూరు అయ్యాయని అందులో భాగంగా దువ్వూరులోని కామనూరు రోడ్డులో ఏర్పాటుచేసిన పశువుల నీటి తొట్టులను ఎంపీడీఓ రామకృష్ణ పరిశీలించారు. ఈ పశువుల తొట్టి వల్ల గ్రామంలోని పశువులకు మేతకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సమయంలో తొట్టిలో నీరు తాగేందుకు అవకాశం కల్పించామన్నారు. ఇప్పటికే 10చోట్ల పూర్తి అయ్యాయని మిగతా గ్రామాల్లో కూడ నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రైతులు పశువుల తొట్లను వినియోగించుకోవాలని తెలిపారు.



# వారిపై చెడు ప్రభావం పడేలా..



ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడు కుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పొ ఒప్పొ అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్ల లేనప్పుడో,ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. ◻

# సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..



తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడడం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శనమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్రదాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణంలోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మధురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..

**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానినకి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్ని. అందులోనూ స్వీట్స్ ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగదారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.

**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు..



వాటిని వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యావరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణాళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగుతున్నా. అలాగే మా వారి ప్రోత్సాహం కూడా నన్ను ముందుకు నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. ◻

# తేనెతో ఆ మచ్చలు దూరం



తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు.. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడు తుంది. మరి అదెలాగో తెలుసుకోవాలనుకుంటున్నారా?

- ◆ కాలి గాయాల పైన తేనెను పూయడం నల్లమచ్చలు పడవు.
- ◆. మొటిమల మీద తేనెను రాయడం వల్ల అతి త్వరగా తగ్గుతాయి.
- ◆. తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి.
- ◆. తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్న మాట.
- ◆. మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లగా మారిందా..? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది. పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- ◆ రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.



**ఇవి కూడా...**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది.
- తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు ఒత్తుగా,ఆరోగ్యంగా తయారువుతుంది.
- టీ, కాఫీ,జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బుదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల బరువు తగ్గే అవకాశాలుంటాయి. ◻

# సాధనం చిన్నది.. సాయం పెద్దది

ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లిక్ గ్రైండర్ అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పనిలేదు.



దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి, టొమాటోలు-ఇలా అన్నిటికీ ఉపయోగించ వచ్చు. ఈ చిన్న సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉంటుంది. ఎక్కువకాలం

# రక్తహీనత లేకుండా..



వర్షం సాక్షిగా వీలైనప్పుడల్లా వేడివేడి మొక్కజొన్న పొత్తును లాగిం చేస్తాం కదా.. ఏదో కాలక్షేపానికి తినడమే కాదు. ఇది ఆరోగ్యాని కీ ఎంతో మేలు చేస్తుంది. ఎలాగంటే..

- ✦ మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రక్తాన్ని వృద్ధిచేస్తుంది.
- ✦ దీన్ని తరచూ తింటే పేగులకు బలం చేకూరుతుంది.
- ✦ మూత్రపిండాల సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది.
- ✦. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించడానికీ సాయపడుతుంది.
- ✦ పక్క తడిపే అలవాటును మాన్పించాలంటే.. తరచూ దీన్ని పిల్లలకు తినిపించాలంటారు నిపుణులు.
- ✦ ఇది మూత్రంలో మంటను తగ్గిస్తుంది.
- ✦ ఈ కాలంలో తరచూ వచ్చే జలుబూ, దగ్గుల నివారణకు ఉపయోగపడు తుంది. ◻

# ఒక్క ఆపిల్‌లో..

ఒక్క ఆపిల్ లో పదికోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. రోజుకో ఆపిల్ తింటే.. ఎన్నో రకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని మనకు తెలుసు. కానీ, ఒక్క ఆపిల్‌ను తింటే 10 కోట్ల బ్యాక్టీరియాలు మన పొట్టలోకి చేరినట్టే అని మీకు తెలుసా! మరీ అంత ఆశ్చర్య పోకండి. అదంతా మనకు మంచి చేసే బ్యాక్టీరియానే! అవును .. 240 గ్రాముల బరువున్న ఒక ఆపిల్‌లో సుమారు 10 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందట. తాజాగా ఆస్ట్రియాలోని గ్రాజ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఆపిల్‌లోని కాడ, గుజ్జు, విత్తనాలు, తొక్క.. ఇలా ప్రతి భాగమూ.. బ్యాక్టీరియా మయమేనట. ఇక గుజ్జు, విత్తనాలైతే బ్యాక్టీరియా హాట్‌స్పాట్‌లే.



అయితే, సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆపిల్ రకాలే ఉత్తమం అంటున్నారు పరిశోధ నలు. ఎందుకంటే, ఈరెండు రకాల ఆపిల్ పండ్లలో బ్యాక్టీరియా సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, అందులో ఉండే మంచి బ్యాక్టీరియాలో మాత్రం తేడా ఉంటుందట. పంట పండే ప్రాంతం, భద్రపరిచే విధానాలను బట్టి వాటిలోని మైక్రోబయోమ్‌ల కంపోజిషన్ మారిపోతుందట. దాన్నిబట్టే ఆపిల్ రంగూ, రుచీ, రూపంలోనూ మార్పులొస్తాయట. ఏదిఏమైనా ఈ ఆపిల్‌లో ఓ బ్యాక్టీరియా సామ్రాజ్యమే ఉందన్నమాట! ఇంతకూ ఈరోజు మీరు మీ పొట్టలోకి ఎన్ని కోట్ల బ్యాక్టీరియాను పంపారు. ◻

# ధైర్యమే ఆయుధం



ఆధ్యాత్మికం


స్వామి వివేకానంద పరివ్రాజక సన్యాసిగా దేశమంతా పర్యటిస్తూ వారణాసి వెళ్లారు. ఆంజనేయ ఆలయం దర్శించుకొని తిరిగొస్తున్నారు. ఇంతలో కోతుల సమూహం కనిపించింది. అన్ని కోతులు ఒకేసారి ఎదురొచ్చే సరికి ఏం చేయాలో తోచక వెనుతిరిగారు. అవి వెంబడించసాగాయి. స్వామీజీ నడక వేగాన్ని పెంచారు. మర్కటాలూ అంతే వేగంగా తరమసాగాయి. నిస్సహాయస్థితిలో స్వామీజీ అటూ ఇటూ చూస్తున్నారు. ఇంతలో దగ్గర్లో చెట్టుకింద ఓ వృద్ధసాధువు ‘అవేమీ చేయవు. భయపడకుండా ధైర్యంగా ఎదుర్కో అని హితవు పలికారు. దాంతో వివేకానంద పరుగు ఆపి నిర్భయంగా, స్థిమితంగా నిలబడ్డారు. తదేక దీక్షతో కోతుల వంక చూశారు. అంతే అవి తోకముడిచి పారిపోయాయి. కొన్ని సంవత్సరాల తర్వాత స్వామీజీ న్యూయార్క్‌లో ప్రసంగిస్తూ వారణాసి సంఘటన ప్రస్తావించారు. ఆ ఉదంతం నుంచి దేన్నయినా ధైర్యంగా ఎదుర్కోవాలనే పాఠం నేర్చుకున్నాను. సమస్యలను చూసి పారిపోకుండా నిర్భయంగా నిలిస్తే ఎంతటి భయానక పరిస్థితులైనా చక్కబడతాయి. ఎదురుతిరిగితే అవే పారిపోతాయి. పిరికివాళ్లకు పిల్లి కూడా పులిలాగే కనపిస్తుంది. ధీశాలులు పులిని చూసినా భయపడరు. వాళ్లను ఏ అవాంతరాలూ అడ్డుకోలేవు. ధైర్యమే ఆయుధమౌతుంది అంటూ



# హరాభరా కబాబ్

**కావలసినవి :** శనగపిండి-పావుకప్పు, బంగాళదుపంలు-మూడు, బచ్చలి తరుగు-రెండు కప్పులు, పచ్చి బఠాణీలు- అరకప్పు, పచ్చిమిర్చి-రెండు, అల్లం- అంగుళం ముక్క, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్ పొడర్- చెంచా, చొప్పున, గరం మసాలా-పావు చెంచా, నూనె, ఉప్పు-తగినంత, జీడిపప్పు-చారెడు.

**తయారీ :** కడిగిన బచ్చలికూరను రెండు నిమిషాలు వేడి నీళ్లలో ఉంచి, తీసి చల్లటి నీళ్లలో వేయాలి. నిమిషం తర్వాత నీళ్ల వడకట్టేసి.. సన్నగా తరిగి పక్కనుంచాలి. శనగపిండిని తక్కువ సెగ మీద కాస్త వేయించి.. మంచి వాసనరాగానే దించేయాలి. బంగాళదుంపలు, పచ్చి బఠాణీలను ఉడికించుకోవాలి. అల్లం, పచ్చిమర్చిలను కచ్చాపచ్చాదంచాలి. ఒక పాత్రలో బచ్చలి తరుగు, పొట్టు తీసిన బంగాళదుంపలు, ఉడికించిన బఠానీలు, అల్లం మిర్చి ముద్ద వేసి పప్పుగుత్తితో మెదపాలి. అందులో శనగపిడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్ పొడర్, గరం మసాలా, ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో వడల్లా చేసి, ఒక్కో దాని మీద జీడిపప్పులు గుచ్చినట్లుగా పెట్టాలి. పెనం మీద కాస్త నూనె వేసి వీటిని వేయించాలి. అంతే..



# నీట్ పరీక్షకు సర్వం సిద్ధం

వైఎస్సార్ జిల్లా, మే 3: మే 03 (ప్రభాత వార్త):

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్2025) ఈ నెల 4న నిర్వహించడానికి జిల్లాలో సర్వం సిద్ధం. చేశాం.తొలిసారిగా జిల్లాలో నీట్ పరీక్ష జరగనుండటంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం నీట్ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష చేసి సూచనలు జారీ చేశారు.ఈ టీసీ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఎన్టీఏ మార్గదర్శకాలను, నియమ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ పరీక్ష నిర్వహించాలన్నారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మోలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు..ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం,మెడిషన్స్ 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రానికి క డిప్యూటీ కలెక్టర్ ను ఇన్చార్జిగా నియమించామని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహించడానికి నియమించిన అధికారులందరూ వారికి అప్పగించిన విధులను తూచా తప్పకుండా నిర్వర్తించాలని ఆదేశించారు 8 సెంటర్లు...2428 మంది విద్యార్థులుజిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి.ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరకానున్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు.సమయం.. నిబంధనలుమే 4 తేదీ ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30లోగా కేంద్రంలోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు పరీక్ష జరుగుతుంది. రెండు దశల్లో తనిఖీలు నిర్వహిస్తారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు. గాజులు, చెవి దిద్దులు, ఆభరణాలు, వాచ్, హ్యాండ్బ్యాగ్, బెల్టు, టోపీ,రుమాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి తీసుకురాకూడదు. పెన్నులు పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుంది.పరీక్ష కేంద్రాల వివరాలుప్రొద్దుటూరు పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలు1.అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్, (మెయిన్), టి.బి రోడ్ ప్రొద్దుటూరు 2.వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు..కడప నగర పరిధిలో ఆరు పరీక్ష కేంద్రాలు1.ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, కడప 2. ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్) హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కడప 3. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎం సి హెచ్ ఎస్ మెయిన్స్,అన్నమయ్య సర్కిల్ దగ్గర కడప 4. పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, కడప5. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,చిన్న చౌక్, కడప 6. వై ఆర్ జెడ్పి హెచ్ స్కూల్ (గర్ల్స్), జడ్పీహెచ్ఎస్ కాలనీ, చిన్నచౌక్,కడవిద్యార్థులకు రవాణా ఏర్పాట్లుప్రొద్దుటూరు, కడప పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవడానికి జిల్లా యంత్రాంగం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసింది.1. కడప డిపో: కడప డిపో వారు కేంద్రీయ విద్యాలయము, రిమ్స్ సెంటరు వరకు ఉదయము 11.00 గంటలకు మరియు 11.30 గంటలకు రెండు బస్సులను నడపడము జరుగుతుంది.2. బద్వేల్ డిపో: బద్వేల్ డిపో నుండి కడపలోని పరీక్షా కేంద్రాల వరకు ఉదయము 09.00, 09.30 మరియు 10.00 గంటలకు మూడు ప్రత్యేక బస్సులు నడపడము జరుగుతుంది.బద్వేల్ డిపో నుండి ప్రొద్దుటూరు కు ఉదయము 9.30 మరియు 10.00 గంటలకు రెండు ప్రత్యేక బస్సులు నడపబడును.3. పులివెందుల డిపో: పులివెందుల డిపో నుండి కడపకు ఉదయము 8.30, 09.00 మరియు 9.30 గంటలకు మూడు ప్రత్యేక బస్సులు నడపబడును. పులివెందుల డిపో నుండి ప్రొద్దుటూరుకు ఉదయము 08.40, 8.55, 09.10 మరియు 09.25 గంటలకు నాలుగు ప్రత్యేక బస్సులు నడపడము జరుగును. 4. జమ్మలమడుగు డిపో : జమ్మలమడుగు డిపో నుండి కడపకు ఉదయము 09.00 మరియు09.30 గంటలకు బస్సులు నడపబడును. 5. ప్రొద్దుటూరుకడప మరియు కడప -ప్రొద్దుటూరు వైపుకు ప్రతి అర గంటకు ఒక బస్సు కలదు.మరియు కడప మరియు ప్రొద్దుటూరు బస్ స్టేషన్ల యందు పరీక్ష వ్రాసే అభ్యర్థుల కొరకు “హెల్ప్ డెస్క్”ఏర్పాటు చేయడమైనది.కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటునీట్ పరీక్ష 2025 సందర్భంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమాచారం కావాలన్నా ఈ 08562246344 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు... నిషేధించబడిన అంశాలు :అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే ముందు .. అత్యంత సున్నితమైన మెటల్ డిటెక్టర్ల సహాయంతో ఏర్పాటు చేసిన విస్తృతమైన ఫ్రిస్కింగ్ నిబంధనలకు లోబడి అనుసరించాలి. అభ్యర్థులు ఈ క్రింది వస్తువులను పరీక్షా కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకెళ్లడానికి అనుమతించబడరు... ఏదైనా ప్రింటింగ్ పేపర్స్, బిట్స్, జ్యామితి/పెన్సిల్ బాక్స్, ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు, ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్, మొదలైన వస్తువులు... ఎలక్ట్రానిక్ వస్తువులైన మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, పేజర్, హెల్త్ బ్యాండ్ వంటి ఏదైనా కమ్యూనికేషన్ పరికరాలతో పాటు.. వాలెట్, గాగుల్స్, హ్యాండ్‌బ్యాగులు, బెల్ట్, క్యాప్ వంటి ఇతర వస్తువులు ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్లెట్, కెమెరా, ఆభరణాలు/లోహ సంబంధిత వస్తువులు అలాగే... ఏదైనా ఆహార పదార్థాలు, ప్యా కింగ్ వస్తువులు, వాటర్ బాటిల్ మొదలైనవి... మైక్రోచిప్, కెమెరా, బ్లూటూత్ పరికరం వంటి కమ్యూనికేషన్ పరికరాలను దాచడం ద్వారా అనైతిక మార్గాల కోసం ఉపయోగించగల ఏవైనా ఇతర వస్తువులు.

# శరవేగంగా హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు

### 50శాంత పనులు పూర్తి : ఎస్ఈ విఠల్‌ప్రసాద్

మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :
హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు హెచ్ఎన్ఎస్ ఎస్ఈ విఠల్‌ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటి వరకు పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి కాలువ లైనింగ్ పనులు 50శాతం పూర్తి అయ్యిందన్నారు. ఈనెలాఖరు లోపు పనులు పూర్తి చేసేందుకు లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రాత్రుంబవల్లు పనులు చేస్తూ ప్రభుత్వ లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. లైనింగ్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతగా చేసేలా కూడా చర్యలు తీసుకొంటున్నామన్నారు. రెండు బ్రాంచ్ కెనాల్స్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షిస్తూ పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పనులను రూ.480కోట్లతో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు రూ.169కోట్లతో రిత్విక్ కంపెనీ చేపడుతోందన్నారు. లైనింగ్ పనులు పూర్తి అయితే జూన్‌నెలాఖరులో చెర్లోపల్లి రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న జలాలను హంద్రీ-నీవా కాలువలోకి విడుదల చేసి కుప్పం వరకు ట్రైల్‌రన్ చేస్తామన్నారు. హంద్రీ-నీవా జలాలు వస్తే మదనపల్లె, తంబళ్ళపల్లె, పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల ప్రాంతాలు సస్యశ్యామలం కానున్నాయన్నారు.


లైనింగ్ పనులు జరుగుతున్న దృశ్యం

ఈ ప్రాంతాల్లో తాగు, సాగునీటి సమస్య తీరనున్నదన్నారు. ఈ కాలువ నీటిని చెరువుకు మళ్ళించి చెరువుల ద్వారా ఆయుకట్టుభూముల రైతులకు జలాలు విడుదల చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు పూర్తి అయ్యేలా అధికారులతో పాటు కాంట్రాక్టులతో సమీక్షిస్తున్నారన్నారు.

## సచివాలయాన్ని ఎండిఓ ఆకస్మిక తనిఖీ



ఒంటిమిట్ట మే 03( ప్రభాతవార్త)
ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె సచివాలయాన్ని శనివారం ఒంటిమిట్ట ఎంపీడీవో కులాయప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం తప్పకుండా విధులకు హాజరుకావాలని ఉదయము సాయంత్రము కచ్చితంగా బయోమెట్రిక్ వేయాలని లేనిపక్షంలో శాఖపరంగా చర్యలు తప్పవన్నారు. పంచాయతీ ప్రజలకు సచివాలయ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను తీర్చాలన్నారు. ప్రజా సంక్షేమార్థం ప్రభుత్వము పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని ఆ పథకాలను ప్రజలకు తెలియజేసి పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలకు వివిధ సర్వేలలో పురోగతి సాధించి ప్రజా వ్యవస్థకు తోడ్పడాలని సచివాలయ సిబ్బందికి ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చిత్రలేఖ పోటీలు



తొండూరు మే 3 (ప్రభాతవార్త):
మండలంలోని శాఖ గ్రంథాలయం తొండూరు నందు 2025 ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు లో భాగంగా ఈరోజు 3 పిల్లలందరికీ గ్రంథాలయ అధికారిని స్వరూప రాణి చిత్రలేఖన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు కథలు చెప్పించడం పద్యాలు చెప్పించడం సృజనాత్మక శక్తి విజ్ఞానమును పెంపొందించుటకు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగినది అని గ్రంథాలయ అధికారిని తెలియజేశారు.

## మైనారిటీలకు సబ్సిడీ రుణాలు

పెనగాలూరు మే 3 ప్రభాతవార్త:
ఉమ్మడి కడప జిల్లాలోని మైనారిటీ మరియు క్రిస్టియన్ వర్గాలకు సబ్సిడీ రుణాలకు 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ Executive Director, డాక్టర్. వి .బ్రహ్మయ్య తెలిపారు. మైనారిటీలకు రూ. లక్ష నుంచి రూ.8 లక్షల వరకు మరియు క్రిస్టియన్ మైనారిటీలకు రూ లక్ష నుంచి రూ 5 లక్షల వరకు రుణాలను అందిస్తామన్నారు. ఎంపికైన వారికీ 50 శాతం సబ్సిడీ మంజూరవుతుందన్నారు. అర్హత కలిగిన వ్యక్తులు https://apobmms.apcfss.in వెబ్ సైట్ నందు అప్లై చేసుకోనవలసినదిగా కోరడమైనది దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 25 వరకు ఇతర వివరాలకు Executive Director, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యాలయం, కడప 9290448452, 08562241137 నెంబర్లను సంప్రదించాలన్నారు.


## ఆరవ తరగతి అడ్మిషన్లు ప్రారంభం

రామసముద్రం మే 3 ప్రభాతవార్త
మండలంలోని ఏపీ మోడల్, కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఆరో తరగతి అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఎంఈఓ 2 ఆంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి 100సీట్లు కస్తూరిభా గాంధీ పాఠశాలలో 40సీట్లు ఉన్నాయన్నారు.ఆరవ తరగతిలో చేరడానికి విద్యార్థులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, రికార్డ్ షీట్, క్యాస్ట్, ఇంకమ్ సర్టిఫికెట్‌లతో పాఠశాల ప్రిన్సిపాల్‌లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలో రిజిస్ట్రేషన్‌న్లు ప్రారంభం

రామసముద్రం మే 3 ప్రభాతవార్త
మండలంలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలలో, 2025,2026 విద్యా సంవత్సరానికి, 1వ తరగతి ఉచిత ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ఈ రోజు నుండి ప్రారంభం అయ్యాయని ఎంఈఓ హేమలత తెలిపారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు బ్లూ మింగ్ రోజేస్, మోడరన్ స్కూల్, భువనేశ్వరి, మదర్ మీరా పాఠశాలలో ఆన్లైన్ ప్రవేశాలు అందుబాటులో వున్నాయి. ఈ అవకాశం ను మండలం లోని ఒకటవ తరగతి లో చేరే ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఎంఈఓ హేమలత తెలిపారు.

## గోడౌన్‌కు చేరిన ప్రభుత్వ పాఠశాల పాఠ్య పుస్తకాలు



రామసముద్రం మే 3 ప్రభాతవార్త
మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించే విద్యార్థులకు 2025 26విద్యా సంవత్సరానికి గాను పాఠ్యపుస్తకాలు గోడౌన్ చేరినట్లు ఎం ఈ ఓ 2 ఆంజనేయులు తెలిపారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సుమారు 18వేలు పాఠ్యపుస్తకాలు వచ్చినట్లు చెప్పారు. పుస్తకాలను ఆయా పాఠశాల ప్రిన్సిపాల్, హెచ్ ఎం లకు అందజేసి విద్యా ర్థులకు పంపిణీ చేయనున్నట్లు ఎం ఈఓ 2 ఆంజనేయులు తెలిపారు.

## మాజీ మున్సిపల్ ఛైర్మెన్‌కు సంతాపం

నిమ్మనపల్లె, మే 3 ప్రభాతవార్త :
పట్టణంలోని మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ముజీబ్‌హుస్సేన్ అనారోగ్యంతో బెంగుళూరులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడంపై నిమ్మనపల్లె మండలంలో కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ముభారక్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు కలరు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నియోజకవర్గంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



రామసముద్రం మే 3 ప్రభాతవార్త
మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన గ్రామదేవత మారేమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయం ముఖ ద్వారం దగ్గర మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసిగ్రామ దేవత మారేమ్మకు పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి కృపాకర భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి భజన కార్యక్రమం భక్తులు నిర్వహించారు.

## ఎక్సైజ్ పోలీసులు దాడి సారా స్వాధీనం

పెద్దమండెం మే 3 ప్రభాతవార్త
ఎక్సైజ్ పోలీసులు శనివారం సారావిక్రయాలపై దాడి చేశారు నవోదయం 2.0 జిల్లాసూపరిడెంట్ మధుసూదన్ ఆధ్వర్యంలో మండలంలోని గుడిసివారి పల్లెలో దాడి చేసి సారా విక్రయిస్తున్న పెద్ద అమీర్ భాష వద్ద 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు అతనిపై కేసు నమోదు చేశారు. అలాగే రామాయణ తండాలో తవులే నాయక్ కుమారుడు మధునాయక్ పొలంలో సర్వేనెంబర్ 51 లో 100 కిలోల బెల్లం ను కనుగొని ధ్వంసం చేశారు అలాగే కంచర్ల సిద్ధవరం పెద్దమండెం లో నల్ల బెల్లం అమ్ముతున్నట్లు తెలిసిన వ్యాపారస్తులకు విక్రయించరాదని ఆదేశించారు ఉన్న బెల్లం కు రికార్డు చూడాలని ఎవరికీ ఎంత అమ్ముతున్నారో వాటి వివరాలను పొందుపరచాలని తెలిపారు అలా లేనిచో చట్టపరంగా విచారించి మీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వ్యాపారస్తులకు హెచ్చరించారు మండలంలో ఎక్కడ సారాలు విక్రయించిన తమ దృష్టికి తీసుకురావాలని వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులో నమోదు చేస్తామని హెచ్చరించారు దీనిపై ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని కావున సారావిక్రయాలను పూర్తిగా అణచివేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మొలకలచెరువు ఎక్సైజ్ సీఐ మాధవి సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ముజీబ్‌హుస్సేన్ మృతి

### ఎమ్మెల్యేలతో పాటు పలువురు సంతాపం

మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :



మదనపల్లె మున్సిపల్ మాజీ ఛైర్మెన్ గుండ్లూరు ముజీబ్‌హుస్సేన్(75) శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్నాళ్ళుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సల నిమిత్తం బెంగుళూరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందడం జరగింది. ఆయన మృతిపట్ల పలువరు సంతాపం తెలిపారు. ఆయన పార్థీవదేహాన్ని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, సీనియర్ నాయకులు సిపి.సుబ్బారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, జువైది అక్బరీ, టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు మున్సిపల్ కార్మిక నాయకులు, సిఐటియు, సిపిఎం, సిపిఐ నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు సందర్శించి సంతాపం తెలిపారు.

మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ముజీబ్‌హుస్సేన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. అనారోగ్యంతో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ శనివారం మృతి చెందారు. ఆయన పార్థీవదేహాన్ని రెడ్డిసాహెబ్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటిలో ముజీబ్‌హుస్సేన్ వైస్‌ఛైర్మెన్‌గా, ఛైర్మెన్‌గా ఉండి ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి ముజీబ్‌హుస్సేన్ ఎంతో కృషిచేశారని కొనియాడారు. రాజకీయాల్లో ఆయన నిక్కచ్చిగా వ్యవహరించి మన్ననలు పొందారన్నారు.

## ఆవిష్కరణలు, పరిశోదనలకు విద్యార్థులకు కేరీర్ ముఖ్యం

### మిట్స్‌లో ఘనంగా వార్షికోత్సవం

కురబలకోట, మే 3 ప్రభాతవార్త :
మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 27వ వార్షిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి బెంగుళూరుకు చెందిన జర్విల్యాబ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ కె.ఆరిమాణిక్య జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోదనలపై విద్యార్థులకు కెరీర్ ముఖ్యమన్నారు. డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు, ఆటోమిషన్, స్థిరమైన సాంకేతిక పరిశ్రమలు స్థాపించేందుకు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రపంచంలో యువత శక్తి అత్యంత కీలకమైందని మీరే సృష్టికర్తలు మరియు, నాయకులుగా ఎదగాలని ఆయన ఆకాక్షించారు. ఆలోచనలు భవిష్యత్తులో కూడా రూపొందిస్తాయని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు టెక్నాలజీపై ఆధారపడి ఉందన్నారు. టెక్నాలజీ లేకపోతే మన మనుగడే కష్టంగా ఉంటుందన్నారు. ఎంతో మంది విద్యార్థులు, అధ్యాపకులు విదేశ్శాలకు కూడా మన కళాశాల నుంచి వెలుతున్నారని ఆయన తెలిపారు. కళాశాలలో వెంచర్ స్టూడియోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలలోని విద్యార్థులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారిలో ఉన్న నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి ఇదో మంచి అవకాశం అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ఆర్‌ఆర్ అకాడమి ఛైర్మెన్ ఎన్.ద్వారకనాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్‌లు ప్రసంగించారు. అనంతరం విద్యార్థిలకు అవార్డులను, గుర్తింపు పత్రాలను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న కరస్పాండెంట్

## ప్రైవేట్ పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు



ముద్దనూరు, మే 03, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ప్రైవేట్ విద్యా సంస్థలలో 2025 26 విద్యా సంవత్సరానికి మండల పరిధిలోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులు, దివ్యాంగులు, అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు వంటి విద్యార్థులకు విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)(ది) ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాల కొరకు మే నెల 15వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని శనివారం నాడు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాలు. షెడ్యూల్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన బీసీ. మైనారిటీ. ఓసి గ్రామీణ ప్రాంత కుటుంబాలకు సంవత్సర ఆదాయం 120000, మరియు పట్టణ ప్రాంత కుటుంబాలకు సంవత్సర ఆదాయం 144000 రూపాయలు మించకుండా ఉండే కుటుంబాల పిల్లలు అర్హులు అని, అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని సూచించారు.

## రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని ఘట్ట



కమలాపురం మే 03 ప్రభాతవార్త
ప్రస్తుతం జరగబోయే డిఎస్సీలో 421 ఉపాధ్యాయ పోస్టులు క్రీడాకోటాలో ఇవ్వడం అనేది రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని ఘట్టం అని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివశంకర్రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందనేందుకు ఇది నిదర్శనమన్నారు. జాతీయస్థాయి క్రీడాపోటీలు, ఆఫ్రో ఏసియన్ గేమ్స్, క్రీడా స్టేడియాలు నిర్మించాలన్నా, డిఎస్సీలో పీఈటీ పోస్టులు అధికంగా కేటాయించాలన్నా, క్రీడాకారులకు క్యాస్ అవార్డు, స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు ఇవ్వాలన్నా అది ఈ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. క్రీడాకారులకు ఇలాంటి ప్రోత్సాహకాలు కల్పించడం వలన యువత పెద్దసంఖ్యలో క్రీడల వైపు మొగ్గచూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి కుంటున్న కలలను నిజం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అందరికీ అందుబాటులో ఎలైట్ అడ్డా

ప్రొద్దుటూరు మే 3 ప్రభాతవార్త




ఆహ్లాదకరమైన వాతావరణంలో పొట్టిపాడు రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర అందరికీ అందుబాటులో ఎలైట్ అడ్డా హోటల్ ను ప్రారంభించినట్లు హోటల్ యజమానులు కేశవరెడ్డి ప్రవీణ్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలమైన మైదానంలో అందరికీ అందుబాటు ధరలతో స్నాక్స్ టీ తోపాటు బిర్యానీ రాగిసంకటి లాంటి రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు అలాగే ఉదయం టిఫిన్ కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు ప్రజలు ఒకసారి సందర్శించి మా రుచికరమైన వంటలను సద్వినియోగం చేసుకొని మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.

## నేటి నుంచి అగస్త్యేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రొద్దుటూరు మే 3 ప్రభాతవార్త



పట్టణ నడిబొడ్డున సాక్షాత్తు అగస్త్య మహమునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ పాలక మండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో శనివారం ఆయన బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంకురార్పణ, సోమవారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, 6వ తేదీ సింహ వాహనం, 7వ తేదీ శేష వాహనం, 8న రావణ బ్రహ్మ వాహనం, 9న హంస వాహనం, 10న నంది, గరుడ వాహనం, 11న గజ వాహనం, 12వ తేదీన రథోత్సవం, 13న వసంతోత్సవం, ధ్వజారోహణం, అశ్వ వాహనం, అన్నప్రసాద వితరణ, 14న పవళింపు సేవ, 15న శాంత్యుత్సవం, ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లికార్జున శెట్టి, ఎక్స్ అఫీషియో మెంబర్ మహేశ్వర శర్మ, సభ్యులు వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## ఈనెల 11న మోడల్ ఈఏపిసెట్

కురబలకోట, మే 3 ప్రభాతవార్త :
మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 11న మోడల్ ఈఏపిసెట్ ప్రాక్టీస్ పరీక్షలు 2025 నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆన్‌లైన్‌లో పరీక్ష విద్యార్థులకు ఏ విధంగా ఉంటుందో సరైన సమయంలో విద్యార్థులు ఆ పరీక్షను ఎలా నిర్దేశించగలరో తెలియజేయుటకు విద్యార్థలకు ఈ మోడల్ పరీక్షను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరోజున ఉదయం 10గంటలకు, మద్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తామని కంప్యూటర్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనపరచిన పదిమంది విద్యార్థులకు ఒకొక్కరికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రిజిస్ట్రేషన్ల కోసం 8712655132, 8712655138 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఆశపడ్డ ఏపీ ప్రజలకు నిరాశే మిగులు



కమలాపురం మే 03 ప్రభాతవార్త
స్థానిక పార్టీ కార్యాలయంలో కమలాపురం వైయస్సార్ సిపి ఇంచార్జ్ నరేన్ రామాంజులరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న జరిగిన మోదీ ,చంద్రబాబు ఏపీ పునః నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం అంతా మోసం. అది పునః నిర్మాణ కార్యక్రమం కాదు.. పునః మ్మోస 2014లో తట్టెడు మట్టి, చెంబుడు నీళ్లు ఇచ్చిన మోదీ ఈ కార్యక్రమంలో అయినా భారీ నిధులు ఇస్తారని ఆశపడ్డ ఏపీ ప్రజలకు నిరాశే మిగులు. తెలంగాణలో 660 కోట్లతో సచివాలయం, ఢిల్లీలో 980 కోట్లతో పార్లమెంటు హాలు నిర్మిస్తే 4600 కోట్లతో అమరావతి నిర్మాణానికి చంద్రబాబు ఖర్చు అంటున్నాడంటే ఇది మోసం కాదా అన్నారు. 99 జిల్లా స్థాయిలోనే పనులు ఉండగా ఒక శాతం ప్రజానీకానికి మాత్రమే రాష్ట్ర సచివాలయంతో పని.ఒక్క శాతం ప్రజల కోసం అంత డబ్బు వెచ్చించి రాజధాని నిర్మిస్తే ప్రాంతీయ అసమానతలు రావా చంద్రబాబు పదేపదే అమరావతిని మహానగరంగా నిర్మిస్తానంటున్నాడు. సభలో పార్లమెంటు, శాసనసభ్యులు ఉండగా రాష్ట్రానికి కావలసిన నిధుల గురించి ఏ ఒక్కరూ మోడీని అడగకపోవడం దురదృష్టకరం. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు ఆశ చూపి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు. పథకాలు అటకెక్కించి ఇప్పుడిప్పుడే పూర్తికాని అమరావతిని నెత్తికెత్తుకోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. దాదాపు సంవత్సరం పూర్తి కావస్తున్నా పెన్షన్లు, జీతాలు తప్ప ఇంకేమీ చేయలేని చంద్రబాబు అసమర్థతను తెలుసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని కూటమిలోని ఇతర పార్టీలు నాయకులు గ్రహించాలన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## బహుజనులకు, ఇమామ్లకు పెన్షన్ మంజూరు చేయాలి



సిద్ధవటం 3 మే ప్రభాతవార్త
మండల కేంద్రమైన సిద్ధోటంలో శనివారం గ్రామ ఉపసర్పంచ్ మైనార్టీ నేత హిదాయత్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ నేతలు మోజన్లు ఇమామ్లకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో మైనారిటీలకు ఆ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ముస్లిం మైనారిటీ అభివృద్ధి కి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారనిసిద్ధవటం కోట, జూ మియా మసీదు ఎంతో పవిత్రమైన మసీదుగా పేరు ప్రఖ్యాత గల పవిత్రమైన మసీదుగా హిందూ ముస్లిం సోదరులు ప్రత్యేక పార్సలను చేస్తారని అలాంటి మసీదు పై కొంతమంది పర్యాటకుల తాకిడి తగ్గిందని చెప్పడం భావ్యం కాదని మట్టి రాజులు, నవాబులు పరిపాలించిన కోటలో పర్యాటకుల తాకిడి పెరిగిందన్నారు.

## వేంపల్లి పట్టణ సమస్యలు

వేంపల్లె మే 03: ప్రభాతవార్త



పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత,పీతా పురం సమన్వయ కర్త డా దాసరి రవిశంక ర్ అన్నారు. డిప్యుటేషన్ మీద వేంపల్లికు వచ్చిన పంచాయతీ సెక్రటరీ కె రామసుబ్బారెడ్డిని శనివారం దాసరి రవిశంకర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన పట్టణంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఇందులో ప్రధానంగా పారిశుద్ధ్య కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు రావడం లేదని చెప్పారు. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. పట్టణంలోని పలు అవార్డుల్లో బోర్లు ఎండిపోయి తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రటరీ రామసు బ్బారెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇందులో రమణయ్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



వేంపల్లి: మే 03 (ప్రభాత వార్త):
విద్యాశాఖ ఆదేశాలతో మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, జెడ్ పి హెచ్ ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను గురువారం నుండి నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ స్టాలిన్ ఐజాక్ పేర్కొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మార్చి నెలలో జరిగిన 10 తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వైఎస్ఆర్ కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. కావున పైన తెలిపిన మూడు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు హాజరై విద్యార్థుల ఫెయిల్ అయిన సబ్జెక్టులను బోధించి రాబోవు పరీక్షల కోసం సన్నద్ధం చేస్తారన్నారు. ఈ విద్యార్థుల కోసం పాఠశాలలో మంచినీటి సదుపాయం కల్పించాలని తెలియజేయడం జరిగినది అన్నారు. కావున మండలంలోని ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ మూడు పాఠశాలలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## గ్రామపంచాయతీని కాపాడండి

వేంపల్లి: మే 03 (ప్రభాత వార్త):



వేంపల్లి మేజర్ పంచాయతీలో పనిచేసే అవినీతి అధికారులను పక్కన పెట్టి గ్రామపంచాయతీని కాపాడాలని మండల తెదేపా కన్వీనర్ సింగారెడ్డి రామమునిరెడ్డి, జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మిని కోరారు. డిపిఓ శనివారం వేంపల్లిలో పారిశుద్ధ పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఆమెను కలిసి పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల అవినీతి ఆరోపణలపై గ్రామ పంచాయతి ఈ ఓ సస్పెండ్ అయ్యారని, అవినీతిలో పాత్ర ఉన్న అప్పటి ఈఓను ఉన్నత అధికారులు చక్రాయపేట కు బదిలీ చేయడం జరిగిందన్నారు. అయితే అవినీతికి పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ ఇక్కడే ఉంటూ రికార్డులు తన వద్ద ఉంచుకొని సిబ్బందిపై రుబాబు చేస్తున్నారన్నారు. జూనియర్ అసిస్టెంట్ అవినీతిపై పులివెందుల డిఎల్పిఓ విచారణ జరుపుతున్నారని, ప్రజల సొమ్ము లక్షల్లో తిన్న అతన్ని ఇక్కడి నుంచి డిప్యుటేషన్ పై వేరే చోటికి పంపాలన్నారు. వారిచ్చిన అవినీతి ఆధారం చూసిన డిపిఓ రాజ్యలక్ష్మి తప్పనిసరిగా ఈ వ్యవహారంపై పులివెందుల డిఎల్పిఓ రమాదేవితో విచారణ జరిపించి సదరు జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణను విధులకు దూరంగా పెడతామని వారికి డిపిఓ హామీ ఇచ్చారు.


## మైనార్టీ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

సుండుపల్లి, మే 03,ప్రభాతవార్త:
మండల పరిధిలోని మైనారిటీ మరియు క్రిస్టియన్ వర్గాలకు చెందినవారు సబ్సిడీ రుణాలకు కొరకు 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలియజేశారు. మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. డాక్టర్.వి.బ్రహ్మయ్య మాట్లాడుతు. మైనారిటీలకు రూ. 1లక్ష నుంచి రూ.8 లక్షల వరకు మరియు క్రిస్టియన్ మైనారిటీలకు రూ 1లక్ష నుంచి రూ 5 లక్షల వరకు రుణాలను అందిస్తామన్నారు. ఎంపికైన వారికీ 50 శాతం సబ్సిడీ మంజూరవుతుందన్నారు. అర్హత కలిగిన వ్యక్తులు వెబ్ సైట్ నందు అప్లై చేసుకోవాల్సిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 25 వరకు ఇతర వివరాలకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యాలయం, కడప సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. 9290448452. 08562241137

## కనుమ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

బ్రహ్మంగారిమఠం మే 3 ప్రభాతవార్త:
కందిమల్లాయపల్లెలో వెలసియున్న శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారు కొలచినవారికి కొంగుబంగారమై భక్తుల కోరిన కోరికలు తీర్చే కల్పవృక్షంగా 101 మంది అక్కాచెల్లెల తో అగ్ర గన్యురాలుగా, గ్రామ సంరక్షినిగా మహా మహిమాన్విత శక్తి స్వరూపిణి అయిన శ్రీ పోలేరమ్మ అమ్మవారు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అనుజ్ఞ మేరకు శ్రీ మాతా గోవిందమాంబ అమ్మవారి ప్రార్థన మేరకు శ్రీ స్వామివారి 3 వ కుమారుడైన పోతులురయ్య స్వామి వారు తండ్రి ఆజ్ఞ మేరకు మలమీది పల్లె నందు తపస్సు చేయునప్పుడు సంరక్షకురాలి గా సేవలు అందించి స్వామివారి వెంట కందిమల్లయపల్లెకు తరలిరాగ అంతట శ్రీ పోతులూ రయ్య స్వామి అమ్మ నీవు మహా శక్తి స్వరూపిణివి నాయన గారి మఠమునకు పొలిమేరనందు ఈ కనుమ దగ్గర లోని మహా నింబ వృక్షము (వేప చెట్టు) ను చూపించి నీవు అందు నివసించమని కోరి నీకును జేజి నాయన ఆరాధన గురు పూజ మహోత్సవముల చివరి రోజున జాతర మహోత్సవములు జరుగుతుందని సెలవిచ్చిరి. అటులనే ఆనాటి నుండి నేటికీ వైశాఖ శుద్ధ ద్వాదశి నాడు అనగా ఈ సంవత్సరం 9 వ తేదీ శుక్రవారం శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవ ము జరుగునని మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యఆచారి తెలిపారు. కావున స్వామి వారి మఠం నుండి పసుపు, కుంకుమ, చీర, సారే తీసుకొని వెళ్ళుట పొంగలి ఏర్పాటు చేయడము జరుగును. ఇందు కార్యక్రమ వివరములు: ఉదయం 8 గంటలకు అమ్మవారి విశేషా అభిషేక మహోత్సవము, 10 గంటలకు అమ్మవారి గుడి రథోత్సవము, 11:30 గంటలకు బోనం సమర్పించుట తదుపరి తీర్థ ప్రసాదములు వినియోగము జరుగును. ఈ కార్యక్రమంలో భక్తాదులు , గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాము.





# విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రోత్సాహక బహుమతులు





**బద్వేలు అర్బన్, మే 3, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బద్వేలు రీజియన్ ఆధ్వర్యంలో 2025 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అట్లూరు ,బద్వేలు, గోపవరం మండలాలలోని 20 ప్రభుత్వ పాఠశాలలో ప్రతి పాఠశాలలో ప్రథమ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నగదు బహుమతిగా రూ.1116/ , మెమెంటో మరియు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ శంషుద్దీన్ గారు హాజరై విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, జాతీయ భావం, గురువుల పట్ల భక్తి, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంకయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం బద్వేల్ రీజియన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల శ్రేయస్సు కోసం విద్యారంగ అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు జీవీ సుబ్బారెడ్డి, ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు యస్. చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి డి.కొండారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రాజు, చెన్నకేశవ రెడ్డి, సి. చెన్నకృష్ణ, ఆపస్ అట్లూరు మండల అధ్యక్షులు రామాంజనేయ రెడ్డి, బద్వేలు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణం రాజు, శ్రీనివాసులు, సుబ్బరామిరెడ్డి,గురయ్య, బొగ్గుల నరసింహారెడ్డి, గోపవరం మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, మోహన్ రెడ్డి, నాగ సుబ్బయ్య, సుబ్బారెడ్డి, బి కోడూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుమలరెడ్డి, కె.వి.రమణ, నందగోపాల్ రెడ్డి పాల్గొన్నారు బద్వేలు మండల విద్యాశాఖ అధికారులు చెన్నయ్య, శ్రీమతి ప్రమీల, అట్లూరు మండల విద్యాశాఖ అధికారి వీరయ్య రాజు, బి.కోడూరు మండల విద్యాశాఖ అధికారి సునీల్ కుమార్ మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ సేవలు స్ఫూర్తిదాయకం





**ప్రొద్దుటూరు మే 3 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణంలో గత నాలుగేళ్లుగా ప్రతి శనివారం మరియు ప్రతి పౌర్ణమి పేద ప్రజలకు అన్నదానం నిర్వహిస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిసి టిడిపి నాయకులు చల్లా రాజగోపాల్ సేవలు స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మరియు స్థానిక ప్రముఖ టిడిపి నాయకులు ప్రశంసలు వెల్లువ కురిపించారు. శనివారం చల్లా రాజగోపాల్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఎంతోమంది ధనవంతులు ఉన్నా సేవా కార్యక్రమాలు చేసే మనస్తత్వం గల వారు కొందరే ఉన్నారన్నారు. అందులో ప్రముఖంగా టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ ముందుంటారని వారు కొనియాడారు గత నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున సుమారు 800 నుండి 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారంటే ఆయన పేద ప్రజలపై ఎంత ప్రేమాభిమానాలు ఉన్నాయనేది స్పష్టమవుతుందన్నారు. చల్లా రాజగోపాల్ తండ్రి స్వర్గీయ చల్లా శివరామయ్య ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వారు కొనియాడారు. ఇలాంటి మహా కార్యాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం పట్ల చల్లా రాజగోపాల్ ను అభినందనలు తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ తో పాటు వారు ప్రారంభించారు. అనంతరం పలు కుల సంఘాలు ప్రజా సంఘాలు చల్లా రాజగోపాల్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల భార్గవ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి వాల్మీకి బోయ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు 22వ వార్డు కౌన్సిలర్ వై యస్ మహబూబ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అడిషనల్ జనరల్ సెక్రెటరీ వెంకట కృష్ణయ్య యాదవ్ చల్లా రవిశంకర్ యాదవ్ మురళీధర్ శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, నల్లం రవిశంకర్, డ్రైవర్ బాషా, సోమాపురం చక్రవర్తి, జయచంద్ర యాదవ్, గోపవరం సుబ్బరాయుడు, హరీష్, రవి పాల్గొన్నారు.

# మహాభారతంలో పాల్గొన్న మంత్రి



**రామాపురం, మే 3 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలంలో జరుగుతున్న మహాభారతంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ద్రౌపతి, కృష్ణుడు పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రామాపురంలో జరుగుతున్న మహాభారతానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మహాభారతం కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మహిళలు, వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి తమ మనువడు సాకేత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**రాజంపేట అర్బన్, మే 3 ప్రభాతవార్త**

బాధిత కుటుంబాలకు చేయూత అందిస్తూ,వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి తిరిగి గౌరవంగా జీవనం సాగించేలా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. బొల్లినేని లీలావర్ధన కు 25 వేలు, రామదాసు రామశేఖర్‌కు 95537 రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవాలంటే తలకి మించిన భారం అవుతుందని, ఆర్థికంగా అంతంత మాత్రమే ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, జగన్మోహన్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆటో డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**బద్వేలు అర్బన్, మే 3, ప్రభాతవార్త**

గోపవరం మండలంలోని శ్రీనివాసపురం నందు శనివారం ఆటో డ్రైవర్ లకు ట్రాఫిక్, నిబంధనలు పై అవగాహన కల్పించి వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారూ.అలాగే ఆటో లో సరిపడు ప్రయాణికులను మాత్రమే ఎక్కించుకోవాలని అంతకుమించి ఎక్కించుకోవడం తగదని సూచించారు. ఎప్పటికప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఆటోకు సంబంధించిన పత్రాలన్నీ సక్రమంగా ఉండేలా రెన్యువల్ చేసుకోవాలని సూచించడంతో పాటు పలు సలహాలు ఇచ్చారు.



# నాటు సారా స్వదినం కేసులు నమోదు

**పీలేరు మే 3 ప్రభాతవార్త:**

నాటు సరస్వతినం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు పీలేరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. నవోదయం 2.0 లో భాగంగా శనివారం పీలేరులో జరిపిన దాడుల్లో నాటు సారా కలిగి ఉన్న కె. నిర్మలా భాయి అనే మహిళ నుంచి 10 లీటర్లు, బి. సరోజమ్మ అను మహిళ నుంచి మరో 5 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకుని వీరితోపాటు, వీరికి నాటు సారా సరఫరా చేసిన మర్రిమాకులపల్లి తండా, జాండ్ల తండాకు చెందిన ఇరువురు వ్యక్తుల మీద కూడా కేసులు నమోదు చేశామన్నారు. అలాగే సూర్యనాయక్ తండా పరిధిలో దాడులు నిర్వహించి నాటు సర తయారీ కోసం సిద్ధం చేసి ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారా, 65 కేజీల బెల్లము స్వాధీనం చేసుకుని ఎం. రామదాసు నాయక్, ఎం. ముని శంకరయ్యల మీద కేసు నమోదు చేశామన్నారు. నవోదయం 2.0 లో భాగంగా నాటు సారా తయారు చేసిన, సరఫరా చేసిన, అమ్మిన, కలిగి ఉన్నా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా నాటు సారా తయారీదారులకు, నాటుసారా తయారీకి వినియోగించే బెల్లం సరఫరా చేసిన వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, నాటు సారాకు సంబందించిన నేరాలు మానుకోని వ్యక్తులపై పిడి చట్టం ప్రయోగించబడుతుందని హెచ్చరించారు. నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరు సహకరిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు లక్ష్మి నరసయ్య, గుణ శేఖర్, సిబ్బంది రత్నం, శేఖర్, బాల గురవయ్య, వినోద్, రెడ్డి శేఖర్, చంద్ర, స్వాతి, జబీనా తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**దువ్వూరు, మే 03, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కడప-కర్నూల్ జాతీయ రహదారిపై చింతకుంట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగ 7మందికి గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మైదుకూరు మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన భక్తులు ఆళ్లగడ్డ మండలం అహోబిలంకు వెళ్లి ముక్కుబడి తీర్చుకొని బొలేరో వాహణంలో వస్తుండగా చింతకుట గ్రామం వద్ద నిర్లక్ష్యంగా అతి వేగంగా వెళ్లడంతో బొలేరో వాహణం బోల్తా పడింది. దీంతో వాహణంలో ప్రయానిస్తున్న సానె చిన్న కొండమ్మ(45) అనే మహిళ మరణించింది. మిగతా 7మందికి గాయాలు కాగా వారు కడప రిమ్స్ లోనూ, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనూ చికిత్స పొందుతున్నారు. కొండమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

# సంవిధాన్ అభియాన్ బచావోను జయప్రదం చేయండి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి,**



**బద్వేలు, మే 3 ప్రభాతవార్త:**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి శనివారం బద్వేలు పట్టణంలోని రహదారులు మరియు బిల్డింగులు అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ తప్పుదారి పట్టిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 40 రోజులు జాతీయ రాష్ట్ర నియోజకవర్గ మండల స్థాయిలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ అభియాన్ బచావో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ బద్వేలు నియోజకవర్గ మండల స్థాయి నాయకులకు విజయ జ్యోతి దిశా నిర్దేశం చేశారు. బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు సంబంధించి వచ్చిన విజ్ఞప్తులను స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారిని కలిసి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఆర్టీసీ అధికారులకు విజయ జ్యోతి పత్రిక మూలకంగా చేస్తున్న విజ్ఞప్తి గోపవరం మండలంలోని రాచాయిపేట బ్రాహ్మణపల్లి సూర్య పల్లి గ్రామాలకు ప్రస్తుతం వారానికి రెండుసార్లు మాత్రమే ఉన్నది వీటిని ప్రతిదినము నడిచేలా నాకు చర్యలు తీసుకోవాలని విజయ జ్యోతి ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బద్వేల్ టౌన్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసింహ. డిసిసి జనరల్ సెక్రెటరీ వై అచ్యుతరాజు, పీసీసీ సభ్యులు డాక్టర్ అన్వర్, బద్వేల్ మండల అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి,మధు సుధన్ రెడ్డి, షామీర్, గోపవరం మండల నాయకులు సాంబయ్య, అట్లూరు మండల నాయకులు గంగయ్య, బి. కోడూరు మండల నాయకులు గుర్రప్ప,బతల వెంకటేష్, షైక్ షాహుస్సేన్, సయ్యద్, నాయబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ధరలు లేక దిగాలు చెందుతున్న టమోటా రైతన్న



**రామసముద్రం మే 3 ప్రభాతవార్త**

మండలంలోని టమోటా పంట రైతులకు ధరలు లేక గత 15రోజులుగా తగ్గుముఖం పడుతుండడంతో టమోటా పంట పండించిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శనివారం బజారులో బాక్స్ 5060 ధర పలికింది. దిగుబడి తక్కువగా ఉన్న ధరలు పెరగడం లేదంటూ రైతులు వాపోతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటా కు డిమాండ్ లేక పోవడం వల్ల ధరలు పెరగడం లేదని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతు లకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. ప్రకృతిని నమ్ముకుని భూమి పై ఆధారపడి ఒక పంట పోతే మరో పంట వస్తుందన్న ఆశతో టమోటా పంట వేసి దిగుబడి బాగా వచ్చినా పంటకు గిట్టుబాటు ధర లేదు. పంట కోసం అప్పులు తీర్చలేక అప్పులు పాలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే శుక్రవారం పడిన అకాల వర్షం, ఈదురుగాలులకు నేల రాలిన మామిడి కాయలు ప్రకృతి వైపరీత్యాలతో మామిడి రైతు కుదేలు అవుతున్నాడు. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో రైతులు ఆశలు నేలరాలుతున్నాయి.పూత దశలో మామిడి పంటకు వ్యాపించిన చీడ పీడల వల్ల దిగుబడి తగ్గి దిగాలతో ఉన్న రైతులకు అకాల వర్షంపడడంతో దిక్కుతోచని పరిస్థితి రైతులు ఎదుర్కొంటున్నారు. ఈదురు గాలులు అకాల వర్షంకురవడంతో ప్రకృతి ప్రకోపానికి మామిడి రైతులు విలవిలాడిపోతున్నారు. పంట నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి రైతులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్న ఎన్టీఆర్ నఫీస్



ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకుంటున్న నఫీస్

**పీలేరు మే 3 ప్రభాతవార్త:**

పీలేరు పట్టణానికి చెందిన తారక రామారావు విజ్ఞాన కళాక్షేత్రం అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్ డాక్టర్ ఎన్టీఆర్ కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడలోని హోటల్ ఐలాపురంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ అద్దంకి రాజా ఆధ్వర్యంలో ఈ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత ఎన్టీఆర్ నఫీస్ మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథం కలిగిన మహానీయుడు ఎన్టీఆర్ అని అభివర్ణించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఐక్యత కోసం ఎంతో కృషిచేశారని, ఆయన అడుగు జాడల్లో తామూ నడుస్తున్నామని చెప్పారు.

# ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ పై సమావేశం

**బద్వేలు, మే 3, ప్రభాతవార్త**

పట్టణంలోని పలు ఇండ్ల స్థలాల ధ్రువీకరణ, క్రమబద్ధీకరణ మరియు గృహ నిర్మాణ అంశాలపై శనివారం ఆర్డిఓ చంద్రమోహన్ ఆయా కార్యాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ అంశాన్ని పటిష్టంగా చేపట్టేలా చూడాలని ఇందుకు సంబంధించి అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు, గోపవరం తహసిల్దార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి హౌసింగ్ ఏఈ, విఆర్వోలు సచివాలయ సిబ్బంది, తదితర సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.




# వైభవంగా గంగ జాతర

**దువ్వూరు, మే 03, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మనేరాం పల్లె గ్రామంలో వైభవంగా గంగ జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని గంగమ్మ గుడిలో గంగమ్మ తల్లికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే బండలాగుడు పోటీలు నిర్వహించగా 22జతల ఎద్దులు పాల్గొన్నాయి. వాటిలో 12 జతల ఎడ్లకు బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎద్దుల పందేలను మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ రెడ్డి ప్రారంభించారు. అలాగే మహిళలచే కోలాటం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ప్రతి రైతుకు అండగా ఉంటాం

**చమర్తి జగన్మోహన్ రాజు..**



**సిద్ధవటం మే 3 ప్రభాతవార్త**

మండలంలోని భాకరాపేట గ్రామంలో గురువారం రాత్రి ఈదురు గాలులు అకాల వర్షాల పంటలు దెబ్బతిన్న అరటి పంటలను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శనివారం బాకరాపేట గ్రామంలో దెబ్బతిన్న అరటి పంటలను పర్యటించి రైతులకు భరోసా కల్పించారు ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు మాట్లాడుతూ అకాల వర్షాలు ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న అరటి పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం చెల్లిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని మా ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పుడు వారికి అండగా ఉంటుందని దెబ్బతిన్నఅరటి పంటలను అధికారులు పరిశీలించి త్వరగా నివేదిక పంపాలని ఆయన అధికారులు ఆదేశించారు ఏ ఒక్క రైతుకు కూడా నష్టం రాలేదు అనే మాట రాకుండా జాగ్రత్త వహించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు రైతుల పంట పొలాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు త్వరగా మరమ్మత్తులు చేసి రైతుల పంట పొలాలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని అధికారులకు ఆదేశించారు గత వైసిపి ప్రభుత్వం లో ఉద్దిమడుగు ప్రాజెక్టు క్రింద మునక ప్రాంతం కింద కొంతమంది పంట పొలాలు నష్ట పరిహార క్రిందతీసుకున్న డబ్బుల్లో భారీగా అవినీతి జరిగిందని నష్ట పరిహారం తీసుకున్న వైసిపి బడా నేతలు కొంతమంది నిరుపేద రైతు కుటుంబాల రైతుల పేర్లు రెవిన్యూ రికార్డులోఆన్లైన్లో రైతులు పేర్లుతీపించి వారికి అన్యాయం చేశారని వైసిపి బడా నేతలు అధికారం ఉంది కదా అని ఇప్పి వ్యవస్థలు నాశనం చేశారని ఆయన మండిపడ్డారు మీరు ఉద్దిమడుగు ప్రాజెక్టులో మీరు చేసిన అవినీతి త్వరలో బయటపడతామని కూటమి ప్రభుత్వం అవినీతి చేసిన ప్రతి ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదనినిజమైన రైతులకు న్యాయం జరగాలని అన్నమయ్య టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సీ డీసీఎల్ ఈ ఈ హరి సేమ్యా నాయక్ అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, టిడిపి నేత పుత్త బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా జీవించండి....



**ముద్దనూరు, మే 03, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో కళా జాగృతి బృందం ఫ్యాక్షన్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ గ్రామాలలో శనివారం నాడు జిల్లా కళాజాగృతి బృందం ఇంచార్జ్ నరసరావు ఆధ్వర్యంలో ముఠా కక్షలో వారి కుటుంబాలను ఎలా చిన్నాభిన్నం చేసుకున్నారో, వారి పిల్లల ఉన్నత భవిష్యత్తు నాశనం చేసుకున్న విధానాన్ని నాటక రూపంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ దస్తగిరి,ఏఎస్ఐ శ్రీనివాసులు, ఫ్యాక్షన్ జోన్ హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కాటిమాయకుంట గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు పొందిన పలువురు సభ్యులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేరు కోసమే అసంపూర్తి నిర్మాణాలను ప్రారంభించిన మాజీ సిఎం

**ట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్**

**ఉనికి కోసమే జగన్ రైతులకు పార్టీ తరుపున పరిహారం**

**టిడిప సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి**

**పులివెందుల,మే 3, ప్రభాతవార్త:**



కేవలం పేరు కోసమే అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేసారు అని ,కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వంలో కోట్లలో బిల్లులు పెండింగ్ లో పెట్టారనీ కేవలం ఉనికి కోసమే నేడు పార్టీ తరుపున వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు పరిహారం ఇస్తున్నారు అని టీడీపీ సీనియర్ నాయకులు మద్దూరి వెంకటరామిరెడ్డి అన్నారు.వైకాపా నాయకులు చేసిన వ్యాఖ్యలను కండిస్తూ తన నివాసం వద్ద శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు జగన్ బిల్లులు ఇవ్వకపోవడం వల్లే కొన్ని నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయనీ,మెడికల్ కాలేజ్ పూర్తి నిర్మాణం కాకపోయినా ప్రారంభించారన్నారు. 2017లో గాలి వానలకు నష్టపోయిన పంటలకు టిడిపి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది అని గుర్తు చేసుకోవాలి అన్నారు. పార్టీ తరపున రైతులను వైకాపా నాయకులు జగన్ ను కోరితే అయ్యే పని కాదు అన్నారు .ఇప్పుడు పార్టీ తరపున కోటీ ముప్పై లక్షలు చెల్లిస్తాం అంటున్నారు మరి 2023 సంవత్సరం లో పవన్ కళ్యాణ్ ఒక్కో కౌలు రైతుకు లక్ష రూపాయలు చొప్పున సాయం చేశారు.అప్పటికి పవన్ ఎమ్మెల్యే కూడా కాలేదు అన్నారు. ముఖ్యమంత్రి చేసిన జగన్ ఒక్కో హెక్టార్ కు 21 ఇస్తాం అని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. గత 47 సంవత్సరాలుగా పులివెందుల ప్రజలు వైయస్ కుటుంబానికి అండగా ఉన్నారని నష్టపోయిన రైతులకు కనీసం 50 వేలు సాయం చేయలేరా అని ప్రశ్నించారు.కేవలం పులివెందుల లో ఉనికి కోసం జగన్ రైతులకు పార్టీ తరపున పరిహారం ఇస్తున్నారు తప్ప మరొకటి లేదన్నారు. లింగాల మండల నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అని ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.మా నాయకుడు బీటెక్ రవి గురించి మాట్లాడే స్థాయి మీకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.